## బీఆర్ఎస్‌లోకి చేరికలు..


తలసాని సాయికిరణ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన యువకులు

ముషీరాబాద్, నవంబర్ 27: ముషీరాబాద్ డివిజన్ కమలానగర్, ఈస్టు ఎంసీహెచ్ క్వార్టర్స్ ప్రాంతానికి చెందిన పలువురు యువకులు సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేశారు. పార్సిగుట్ట బద్దిపోచమ్మ దేవాలయం వద్ద జరిగిన బీఆర్ఎస్ ఎన్నికల సభలో సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి తలసాని సాయికిరణ్ యాదవ్, యూత్ విభాగం నేత ముఠా జయసింహ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. బీఆర్ఎస్ నాయకులు సోమసుందర్, పార్టీ నేతలు ముఠా జయసింహ, ఆకుల అరుణ్, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టే ప్రజలకు శ్రీరామరక్ష

చిక్కడపల్లి, నవంబర్ 26 : కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని నాశనం పట్టిస్తుందని తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారుడు ఈ. అప్పారావు అన్నారు. సోమవారం బాగ్‌లింగంపల్లిలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వస్తే తరతరాలు నష్ట పోతారని ప్రజలను హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ 9 సంవత్సరాల్లో 60 సంవత్సరాల అభివృద్ధి చేసి చూపించారని ఆయన వివరించారు. బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

## ముఠా గోపాల్‌కు డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మద్దతు

కవాడిగూడ, నవంబర్ 27: ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని గాంధీనగర్ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బర్ల రమేశ్, ప్రధాన కార్యదర్శి అయిత సాయిలు అన్నారు. ఈ మేరకు సోమవారం వారు కవాడిగూడలో మాట్లాడుతూ ముఠా గోపాల్‌కే సంపూర్ణ మద్దతునిస్తున్నామని వెల్లడించారు. తమ ఓట్లు బీఆర్ఎస్‌కేనని చెప్పారు. ముఠా గోపాల్‌ను 50 వేల మెజారిటీతో గెలిపించుకుంటామని పేర్కొన్నారు. అసోసియేషన్ సభ్యులు సురేందర్, మంద అనిల్, డెక్క రవి, సంపత్, యాకయ్య, నగేశ్ పాల్గొన్నారు.

# బస్తీల బాగుకోరితే బీఆర్ఎస్‌ను గెలిపించండి

**● బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్**


ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్ సమక్షంలో పార్టీలో చేరిన యువకులు. నాయకులు

ముషీరాబాద్/ చిక్కడపల్లి, నవంబర్ 27: దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీకే ప్రజలు మద్దతు ఇస్తున్నారని బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్ అన్నారు. నియోజకవర్గంలో గడిచిన ఐదు సంవత్సరాల్లో చేసిన అభివృద్ధిని చూసి మరో సారి తనను ఆశీర్వదించాలని కోరారు. సోమవారం బాగ్‌లింగంపల్లిలో శ్రీరాంనగర్ బస్తీలో పార్టీ నాయకులు వివేక్ ఆధ్వర్యంలో జరిగిన సభలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, ముఠా జయసింహ సమక్షంలో పెద్ద ఎత్తున్న యువకులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అభివృద్ధిని చూసి యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పార్టీలో చేరుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ నాయకుడు ఆర్. వివేక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యకర్యమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు రావులపాటు మోజస్, ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డి, నాయకులు బబ్లూ, కిషన్‌రావు, ముఠా రామ్‌రాజ్, జయదేవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా హితం, బస్తీల బాగుకోరుకునే బీఆర్ఎస్ పార్టీని ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని ముఠా గోపాల్ ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం అడిక్‌మెట్ డివిజన్ పద్మకాలనీలో నిర్వహించిన సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. పార్టీల ప్రచారాలను నమ్మవద్దని, ఎన్నిలప్పుడు వచ్చేపోయే నేతలు చెప్పే మాయమాటలు నమ్మవద్దని, ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముఠా జయసింహ, బి.శ్రీనివాస్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, కె.సురేందర్, జెల్ల భిక్షపతి, మనోహర్, నేత శ్రీనివాస్, సురేందర్, సయ్యద్ అస్లాం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.


పద్మకాలనీలో జరిగిన సభలో పాల్గొని మాట్లాడుతున్న ముషీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్

**చండీ హోమం..**

ముషీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్ విజయం సాధించాలని కాంక్షిస్తూ ముషీరాబాద్ బ్రాహ్మణ సమాఖ్య ప్రతినిధులు సోమవారం చండీ హోమం నిర్వహిచారు. అడిక్‌మెట్ డివిజన్ బాలాజీనగర్‌లో బీఆర్ఎస్ నేత కొండపల్లి మాధవ్ నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో పలువురు వేద పండితులు చండీహోమం నిర్వహించగా పలువురు బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు, స్థానిక మహిళలు పాల్గొని ముఠా గోపాల్‌కు మద్దతు తెలిపారు. ఎన్నికల ఇన్‌చార్జులు ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్, ఎక్కాల కన్నా, యూత్ విభాగం నేత ముఠా జయసింహ, బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు సాయిప్రసన్న, శ్రీధర్ శర్మ, ప్రేమలతారెడ్డి, శైజల, శివముదిరాజ్, జయ శ్రీ, అన్నపూర్ణ, స్వర్ణలత, శ్యాంసుందర్, రామస్వామి, బొట్టు శ్రీనివాస్, శ్రీకాంత్ పాల్గొన్నారు.


చండీ హోమం నిర్వహిస్తున్న ముఠా గోపాల్

